తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
30 ఏళ్ల ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

## స్వర్ణ రథంపై ఊరేగిన గణనాధుడు



కాణిపాకం, మే 5 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేతుడైన గణ నాధుడు స్వర్ణ రథంపై అధిరోహించి ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. దేవస్థానంలో సంకటహరచతుర్థి సందర్భంగా రాత్రి స్వామి వారికి స్వర్ణ రథోత్సవం నిర్వహించారు. పగలు స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం 9 గంటలు, 11 గంటలు, సాయంత్రం 5 గంటలకు మూడు దఫాలుగా సంకటహర చతుర్థి రథంను నిర్వహించగా రాత్రి స్వర్ణ రథోత్సవంను నిర్వహించారు. ఈ మేరకు సిద్ధి, బుద్ధి సమేతుడైన గణనాధుడు సర్వాలంకృతుడై ఆలయ మడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కాటక్షించారు. ఆలయ డిప్యూటీ ఇఒ సాగర్‌బాబు, ఎఇఒ రవీంద్ర బాబు, సూపరిటెండెంట్లు కోదండపాణి, వాసులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో క్యారియర్ భారీ పరిశ్రమకు శంకుస్థాపన

### నేడు మంత్రి నారా లోకేష్‌చే భూమిపూజ



హెలిప్యాడ్ స్థలం పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, శ్రీసిటీ ఎండీ, ఎస్పీ, తదితరులు

సత్యవేడు, మే 5 ప్రభాతవార్త:
సత్యవేడు మండల పరిధిలోని శ్రీసిటీలో క్యారియర్ ఏసీ తయారీ యూనిట్ శంకుస్థాపనకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శ్రీసిటీలో శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు హెలిప్యాడ్, భూమిపూజ స్థలం తదితర అవసరమైన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, శ్రీసిటీ ఎండీ రవి సన్నారెడ్డిలతో కలసి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమెరికాకు చెందిన ప్రముఖ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో భారీ పరిశ్రమ స్థాపనకు సిద్ధమైందన్నారు. గృహేతర అవసరాలకు అనువైన ఆధునిక ఏసీ ఉత్పత్తుల తయారీ యూనిట్‌ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం నేడు బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, అలాగే సంస్థ సీఎండీ డేవిడ్ గిట్‌లిన్ కూడా పాల్గొననున్నారని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. హెలిప్యాడ్,భూమిపూజ స్థలం తదితర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ, శ్రీసిటీ ఎండీతో కలసి పరిశీలించనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ రవికుమార్ ఆచారి, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్, స్పెషల్ బ్రాంచి సీఐ విక్రమ్, పరిశ్రమశాఖ, శ్రీసిటీ క్యారియర్ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నెయ్యి 'జిడ్డు'లో ఇక సంచలనాలే!?

### -పెద్దలే టార్గెట్‌గా సర్కార్ యాక్షన్



ప్రభాతవార్త-తిరుపతి:
లక్షలాది తిరుమల లడ్డూలు నాణ్యతలేకపోవడం వెనుక "కల్తీ"నెయ్యి జిడ్డు పాపంలో ఇప్పుడు ఎందరి మెడకికి "ఉచ్చు"బిగుస్తుందోననే సంచలనాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే ఈ కల్తీపాపంలో పలువురు టిటిడి మార్కెటింగ్, కొనుగోళ్ళ విభాగాల అధికారులు కటకటాల వెనక్కు వెళ్ళగా పాత్రధారులైన డెయిరీల ఉద్యోగులు, యాజమానులు, ట్యాంకర్ల డ్రైవర్లు రిమాండ్ నుండి బెయిల్‌పై బయట ఉంటున్నారు. రసాయనాలు కలిపిన నెయ్యిసరఫరా చేసి దేవుని లడ్డూలను కల్తీచేసిన ఉదంతంలో సిబిఐ సిట్ అధికారులు అందించిన నివేదికలు,తాజాగా విశ్రాంత ఐఎఎస్,సిఎస్ దినేశ్‌కుమార్ ఏకసభ్యకమిటీ 54పేజీల సమగ్ర నివేదికలతో ముందుముందు పాపంలో ఎందరు బయటకు రానున్నారనేది మాత్రం విస్మయం కలిగిస్తోంది. పూర్తిగా టిటిడి చరిత్రలోనే టెండర్ల విధానంలో మార్పులు చేయడం, టిటిడి మార్కెటింగ్, కొనుగోళ్ళ విభాగాల్లోని ఉన్నతాధికారులు, పోటు విభాగం అధికారులు అక్రమాలకు పాల్పడినట్లు నివేదికల్లోని సారాంశం. దీన్ని ఆధారాలుగా తీసుకుని రాష్ట్రప్రభుత్వం మరింత పకడ్బందీగా 2019-24 మధ్య కాలంలో టిటిడికి సరఫరా చేసిన నెయ్యి సంస్థలు, కాంట్రాక్టర్లతోబాటు గత ప్రభుత్వంలోని బోర్డు పెద్దలు, ఉన్నతాధికారులపై చర్యలకు సిద్ధమైంది. ఇంకా కొందరు టిటిడి అధికారులు విశ్రాంత ఇఒ ఏవి ధర్మారెడ్డి, సుదీర్ఘసెలవుపై వెళ్ళిపోయిన ఎఫ్ఎసిఎఒ ఓ.బాలాజీ, అప్పట్లో కొనుగోళ్ళవిభాగం జిఎంలు పి.జగదీశ్వర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్‌వి సుబ్రమణ్యం, డాక్టర్ బి.సురేంద్రనాథ్, ఎం.విజయభాస్కర్‌రెడ్డిలు కీలకంగా టెండర్లు విధానంలో మార్చేందుకు సహకరించారనేది ఏకసభ్యకమిటీ నివేదిక. కల్తీనెయ్యి సరషరాలో వీరి పాత్ర ఎంతవరకు ఉందనేది కూడా కమిటీ తేల్చేసింది. కొందరిపై క్రమశిక్షణచర్యలు తీసుకోవాలని సూచించింది. అయితే మాజీ జిఎం సుబ్రమణ్యంను సిట్ ఇదివరకే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపింది. ఆయన బెయిల్‌పై ఉన్నారు. 2019-22మధ్యకాలంలో ఏవి ధర్మారెడ్డి అదనపు ఇఒగా పనిచేసినా ఆయన పూర్తిగా తీసుకున్న నిర్ణయాలతోనే అప్పటి టిటిడి బోర్డుతో ఏకీభవించి నాణ్యత లేని నెయ్యిసరఫరాకు వంతపాడారనేది తేలిన విషయం.

### నేడు టీటీడీ పాలకమండలి సమావేశం

తిరుమలలో టి టి డి చైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన అన్నమయ్య భవనంలో బుదవారం 10:30 గంటలకు ప్రారంభంకానున్న బోర్డు సమావేశం.

వేసవి సెలవుల్లో సామాన్యభక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రధానంగా చర్చ

టిటిడి ఉద్యోగుల హెల్త్ ఇన్సూరెన్స్ పరిమితిని రూ 3 వుంచి 5 లక్షల వరకు పెంచే అవకాశం

టిటిడి ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి, మోలిక సదుపాయాలు కల్పనపై చర్చించి నిర్ణయం

శ్రీవారి ఆలయ మాడావీధులు, రహదారులు, కూడళ్లకు...శ్రీవారి భక్తాగ్రేసుల పేర్లు

## పాలిసెట్లో.... బాలికలదే హవా...



**విడుదలైన పాలిసెట్ ఫలితాలు...**
**జిల్లాలో 92.57 శాతం ఉత్తీర్ణత**
**రాష్ట్ర స్థాయిలో పదవ ర్యాంక్, ఎస్వీయూ పరిధిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన మోక్షిత్**
**93.9శాతంతో మళ్లీ బాలికలదే హవా...**

తిరుపతి విద్య, మే 5 ప్రభాతవార్త
పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సులల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ పాలిసెట్ 2026 ఫలితాలల్లో తిరుపతి విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. మంగళవారం విడుదలైన ఫలితాలలో తిరుపతి జిల్లాలో 92.57 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలల్లో గత నెల 25వ తేదీన జరిగిన పాలిసెట్కు 4794మంది విద్యార్థులు హాజరుకాగా 4438 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది సైతం బాలురుతో పోలిస్తే బాలికలే పైచేయి సాధించారు. కాగా తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కోచింగ్ కు హాజరైన సుమారు 500 మంది విద్యార్థులల్లో 90శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

120కి 120 మార్కులు సాధించిన మోక్షిత్

ఏపీ పాలిసెట్ ఫలితాలలో విశ్వం విద్యా సంస్థలో శిక్షణ పొందిన వెల్దుర్తి మోక్షిత్ 120 మార్కులకు గాను 120 సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి 10వ ర్యాంక్ సాధించారు. అలాగే ఎస్వీయూ రీజన్లోనూ, జిల్లాలో స్థాయిలో సైతం ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అలాగే శశి విద్యా సంస్థల విద్యార్థి ఎన్ గిరిష్ 119 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. వీరితో పాటు డి శ్యామ్నాథ్ శ్రీహర్ష 119 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 59వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించి విజయకేతనం ఎగుర వేశారు. కాగా ఎస్వీయూ రీజన్లో టాప్ టెన్లో నలుగురు నలుగురు తిరుపతి విద్యార్థులు

## జాతరో..జాతర!

### తాతయ్యగుంటగంగమ్మ జాతరకు రాత్రి చాటింపు
### ఉదయం వేడుకగా విశ్వరూపస్థూపంకు అబిషేకం



తిరుపతి, మే 5 ప్రభాతవార్త:
తిరుపతినగర గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో జాతర వేడుకలకు శ్రీకారం చుట్టారు. వారంరోజులు పాటు జరిగే ఈ జాతరకు మంగళవారం రాత్రి 11గంటలకు తిరుపతిరూరల్ అవిలాల నుండి సారేతీసుకువచ్చి నగర పొలిమేర్లలో చాటింపు వేశారు. వారం రోజులు తిరుపతి వాసులు గ్రామ పొలిమేరలను దాటివెళ్లరాదని దాని అంతర్థారం, గంగమ్మజాతరకు మంగళవారం ఉదయం ఆలయం ప్రాంగణంలోని విశ్వరూపస్థూపానికి నీళ్ళు, పసుపు, కుంకుమ, కొబ్బరిజలం, తేనె, పంచామృతాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు ,ఆలయ అధికారులు ,పాలకమండలి హాజరయ్యారు. స్థూపాన్ని పసుపుకుంకుమలతో అలంకరించి భక్తులు మొక్కుగా తీసుకువచ్చిన సారేతో ఒడిబాలు గట్టారు. దీంతో అమ్మవారి జాతర ప్రశాంతంగా జరగాలని వేడుకున్నారు. నేటి నుండి గంగమ్మ రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 12వతేదీ గంగజాతర వేడుకలు జరుగుతాయి. ఈ విశ్వరూప అభిషేకంలో తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు దంపతులు, టిటిడి బోర్డు సభ్యరాలు పనబాక లక్ష్మి, టిడిపి,బిజెపి,జనసేన నేతలు జెబి శ్రీనివాస్, ఆర్‌సి మునికృష్ణ, సామంచి శ్రీనివాస్,రాజారెడ్డి, గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఈఓ ఎ.జయ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



**రైల్వే కోడూరు రూరల్ మే5( ప్రభాతవార్త)::** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన డ్వాక్రా మహిళల వివోఏలకు 173 5జి స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు వెలుగు పీడి శోభన్ బాబు తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరు వెలుగు కార్యాలయంలో స్మార్ట్ ఫోన్లో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ రూప నంద రెడ్డి సతీమణి వరలక్ష్మి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొని వెలుగు మహిళలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సంఘాల సహాయకులకు 5జి స్మార్ట్ ఫోన్ పంపిణీ ద్వారా డిజిటల్ సాధికారికతను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో గ్రామ సంఘాల సహాయకులకు వివో ఏ ఫోన్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సోమల రాజు మల్లికార్జున రాజు, డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాష్, మహిళ నాయకురాలు పట్టా ఉమా, సంయుక్త, పుష్పలత, దీప్తి తో పాటు ఐదు మండలాలకు చెందిన వెలుగు ఏపీఎంలు వివోలు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో వశిష్ట డిగ్రీ విద్యార్థుల ప్రభంజనం...

**రైల్వే కోడూరు రూరల్, మే 5 ప్రభాతవార్త**





రైల్వే కోడూరు పట్టణంలోని వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళ వారం విడుదలైన సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో విజయ దుందుభి మోగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ఫస్ట్ సెమిస్టర్ బీఎస్సీ, బి బి ఏ, బీకాం, బీసీఏ పరీక్షలకు హాజరైన 40 మంది విజయవంతంగా మంచి ఫలితాలను సాధించినట్లు వారు తెలిపారు. సుమ ఎస్ జి పి ఏ 10/10, యలరాతి కావ్య, అర్చన మంచి మార్కులతో విజయం సాధించారని తమ కళాశాలలో విద్యతోపాటు క్రమశిక్షణ కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రారంభించిన అప్పటినుంచి గురుదేవ వశిష్ట మంచి ఫలితాలతో విజయాన్ని సొంతం చేసుకుంటుందని నారాయణ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవతి, శ్రీరాములు, ప్రభాకర్, నాగమణి, అనిషా, రామాంజల్ సిద్దేశ్వర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మృతి

**రైల్వేకోడూరు రూరల్, మే 5 ప్రభాతవార్త**



రైల్వే కోడూరు మండలంలోని మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ సమీపంలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి రైలు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. ఈ సందర్భంగా స్థానికుల వివరాల మేరకు రైల్వేలో పని చేసి విరమణ పొందిన రామచంద్రయ్య(88) రైలు కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడు రైల్వేకోడూరు పట్టణానికి చెందిన వాడిగా గుర్తించారు. ఈ మృతి కి గల కారణాలు తెలియ రావాల్సి ఉంది. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తును ప్రారంభించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కౌలు రైతులకు సిసి ఆర్సి కార్డులకు దరఖాస్తు చేసుకోండి:: ఏవో

**రైల్వే కోడూరు రూరల్, మే 5 ప్రభాతవార్త**

రైల్వే కోడూరు మండలంలోని కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డుల కొరకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని రైల్వే కోడూరు వ్యవసాయ అధికారి సందీప్ తెలియజేశారు. సాగు హక్కు పత్రాల జారీ ప్రక్రియ ప్రారంభమైందని పంట సాగు చేసుకున్న కౌలు రైతులు ఎవరైనా ప్రభుత్వ లబ్ది పొందాలంటే తప్పనిసరిగా ఈ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైన రైతులు వెంటనే తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 6,7న చిట్వేలిలో ఉరుసు మహోత్సవం

**చిట్వేలి, మే 5 ప్రభాతవార్త:**



శ్రీ హజరత్ జనాబ్ సయ్యద్ షా సాదక్ వలి ఖుదసిర్రహు వారి ఉరుసు మహోత్సవాన్ని ఈనెల 6, 7 వ తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సయ్యద్ జిలాని భాషా హుసేని ముత్తవల్లి ఆస్థానయే సాధిఖీయ మంగళవారం తెలియజేశారు.6 వ తేదీ బుధవారం రాత్రి శ్రీవారి చందన మహోత్సవం పిఠాధిపతి ఇంటి నుండి ఫకీరుల మేళతాళాలతో బయలుదేరి దర్గా వద్దకు చేరతాయన్నారు. అలాగే 7 వ తేదీ గురువారం ఉరుసు మహోత్సవం, 8 తేదీ శుక్రవారం ఉదయం జెండా మెరవని, తదుపరి ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కావున భక్తులు విరివిగా పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## శ్రీ గంగమ్మకు ప్రత్యేక పూజలు

**పులిచెర్ల, మే 5 ప్రభాతవార్త**



పులిచెర్ల నందు వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవస్థానంలో గంగమ్మ జాతర సందర్భంగా మొదటి మంగళవారం అమ్మవారికి కలసస్థాపన అభిషేకం నిర్వహించి అమ్మవారిని విశేషాలంకారంతో సర్వాంగ సుందరంగా అలంకరించి అర్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అధిక సంఖ్యలో భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పులిచెర్ల వాస్తవ్యులు మధుసూదన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఫోటో

## జాబ్ మేళాను యువతి,యువకులు సద్వినియోగం చేసుకోండి

**కేవీబీ పురం, మే 5 ప్రభాతవార్త:**

కేవీబీ పురం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మాలతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతుందని తెలిపారు. కేవీబీ పురం మండలం, నియోజకవర్గంలో చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతి, యువకుల కోసం ఈఎంసీ క్లస్టర్, శ్రీసిటీ, తిరుపతి, చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలల్లో 700పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జపాలి హనుమాన్ జయంతి ఉత్సవాలకు తుడా చైర్మన్‌కి ఆహ్వానం



తిరుపతి కలెక్టరేట్, మే 5 ప్రభాతవార్త : మే 12న జరగనున్న శ్రీహనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని, తిరుమల జపాలి తీర్థం, పాపవినాశనం ఆంజనేయ స్వామి ఆలయ రిటర్నింగ్ అధికారి అర్జున్ దాస్ నేతృత్వంలో అర్చక బృందం మంగళవారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివ నారాయణ, వేణుగోపాల్ స్వామి చైర్మన్‌కి వేదాశీర్వచనం అందించారు. అనంతరం హనుమాన్ జయంతి పర్వదినం నాడు జపాలి పాపవినాశనం క్షేత్రాల్లో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా చైర్మన్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు..

## జూలై 15న మార్కెట్‌లోకి హెర్బల్ ప్రాడెక్టు

**తొట్టంబేడు,మే 5 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చిలకా వారి కండ్రిగకు (కారాకొల్లు గ్రామీణ శాస్త్రవేత్తలు) చెందిన గ్రామీణ శాస్త్రవేత్తలచే సృష్టించిన 'భూ అమృతం' హెర్బల్ ప్రాడెక్టు జూలై 15న మార్కెట్‌లోకి విడుదల అవుతుందని మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి పార్లమెంటు రైతు విభాగం ఉపాధ్యక్షుడు టి. ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.గత కొంత కాలంగా కారాకొల్లు గ్రామానికి చెందిన గ్రామీణ శాస్త్రవేత్తలు గల్లా చంద్రశేఖర్ ఆకుపసర్లుతో అద్భుతాలు సృష్టిస్తున్నారని వివరించారు. వీరు రైతులకు అవసరమైన భూసంబంధిత ఆధారిత ఉత్పత్తులను నిర్వహిస్తున్నారు.వీరి కృషికి ఉప రాష్ట్రపతి అవార్డులను అందుకున్నారు. అయితే కొందరు గ్రామీణ రైతులకు సంబంధించిన ఉత్పత్తులను తామే తయారు చేసామని ప్రకటించుకుంటూ రైతుల్ని తప్పు దారి పట్టిస్తున్నారని సమావేశంలో వివరించారు. అయితే తాము తయారు చేసే ఉత్పత్తులు జూలై 15న మార్కెట్‌లోకి వ స్తుందన్నారు.రైతులు గ్రామీణ శాస్త్రవేత్తలతో సహకరించాలన్నారు. మీడియా సమావేశంలో రైతు సంఘ ఉపాధ్యక్షుడు ప్రకాష్‌రావు, రైతులు అంజూరు రఘురామయ్య, పి.వెంకటేశ్వర్లు, కె.హరినాయుడు, కందేరి రాజానాయుడు, మద్దినేని మురళినాయుడు, బెజవాడ హరిబాబు,డి.ఢిల్లి,గాలి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ సప్లిమెంటరీలో వంద శాతం ఉత్తీర్ణత

**– కలెక్టర్ సుమిత్‌కుమార్**



**చిత్తూరు, మే 5 ప్రభాతవార్త:** టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్ కుమార్ ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు రెమెడియల్ తరగతుల నిర్వహణ ఏర్పాట్లతో పాటు అధిక ఉత్తీర్ణత సాధించిన పాలసముద్రం, పూతలపట్టు మండలాలు, తక్కువ ఉత్తీర్ణత సాధించిన తవణంపల్లి, చిత్తూరు, యాదమరి మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టెన్త్‌లో ప్రస్తుతం ఫెయిల్ అయిన విద్యార్థులకు 313 సెంటర్లలో రెమెడియల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తరగతులకు విద్యార్థులు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హాజరయ్యేలా హెడ్మాస్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులతో తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు సక్రమంగా తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో రానున్న విద్యాసంవత్సరంలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీల్లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా శ్రద్ధ వహించాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించడానికి అంగన్‌వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఇఒ రాజేంద్రప్రసాద్, ఎస్ఎస్ఎ పిఓ వెంకటరమణ, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులు హాజరయ్యారు.

## డెలవరీ ఛార్జీల మోత

**– వంట గ్యాస్ వినియోగదారులు నిలువుదోపిడి**

**గుడిపాల, మే 5 ప్రభాతవార్త:** మండలంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఎల్‌పిజి భర్తీ సిలెండర్‌పై అదనపు ఛార్జీలు వసూలు చేస్తుండటంతో వినియోగదారులు నిలువుదోపిడికి గురవుతున్నారు. వంట గ్యాస్ డెలవరీకి సంబంధించి 5 కిమీలోపు దూరం వుంటే వినియోగదారులు ఏజెన్సీ నిర్వాహకులకు ఎలాంటి డెలవరీ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. అలాగే గతంలో 5 కిమీ కంటే ఎక్కువ దూరం వున్నట్లైతే వినియోగదారులు డెలవరీ చార్జీల కింద రూ.20 చెల్లించాల్సి వుంటుంది. అయితే ఇటీవల ఈ నిబంధనను సైతం తీసి వేశారు. అయితే మండల పరిధిలోని ఓ గ్యాస్ ఏజెన్సీ నిబంధనలకు విరుద్దంగా వినియోగదారుల నుండి డెలవరీ ఛార్జీల పేరిట అదనపు మొత్తాలను వసూలు చేసి దోపిడికి పాల్పడుతుంది. ఈ ఏజెన్సీ డెలవరీ బాయ్స్ వినియోగదారుల నుండి ఒకొక్క సిలెండర్‌పై రూ.50 నుండి రూ.60 వరకు దండుకుంటున్నారు. ఈ విషయంపై వినియోగదారులు ప్రశ్నిస్తే మీకు సిలెండర్ కావాలా! వద్దా! డెలవరీ ఛార్జీలు చెల్లిస్తే సిలెండర్ ఇస్తాం! లేదంటే లేదు! అని స్పష్టం చేస్తుండటంతో వినియోగదారులకు దిమ్మ తిరుగుతోంది. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల అక్రమార్జనకు కళ్లెం వేయడానికి చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుకుంటున్నారు.

## నేడు శ్రీదేవి భూదేవి శ్రీ వరదరాజస్వామి ప్రత్యేక పూజలు

**పూతలపట్టు, మే 5 ప్రభాతవార్త** మండలంలో పూత లపట్టు గ్రామంలో వెలసియుండు అతి పురాతన ఆలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజుల స్వామి ఆలయమునకు మహా కుంభాభిషేకం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మూడు రోజులు పూజలు నిర్వహిస్తారు బుధవారం ఉదయం ఏడు గంటలకు విశ్వక్ సేవ పూజ, సాయంత్రం 6:30కి నిమిషాలు దీపారాధన అగ్ని ప్రతిష్ట హారతి తీర్థప్రసాదాలు జరుగును గురువారం ఉదయం 7:30కు నిమిషాలకు అగ్నిప్రనయం, కుంభారాధన, నిత్య హోమం, అర్చనలు, తీర్థప్రసాదాలు వితరణ సాయంత్రం 6:30కు విగ్రహాలకు విశేష ఏకాంత సేవ, తీర్థప్రసాదాలు వినియోగం, శుక్రవారం ఉదయం 7:30 గంటలకు విమాన గోపురానికి వరదరాజులు స్వామికి, వీరాంజనేయ స్వామికి, వేణుగోపాల స్వామికి కుంభాభిషేకం జరుగును సాయంత్రం 5.30 నిమిషాలకు కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ భక్తులు విచ్చేసి పూజలు జయప్రదం చేయాలని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఘనంగా శ్రీ తిరుపతి గంగమ్మ జాతర చాటింపు



**కుప్పం, మే 5 ప్రభాతవార్త** కుప్పం గ్రామదేవత, జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతర చాటింపు కార్యక్రమం మంగళవారం అర్ధ రాత్రి ఘనంగా నిర్వహిం చారు. అంతకుముందు ఉదయం అమ్మవారి ఆలయం వద్ద కొడి మానుకు పూజను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అలాగే పాతపేట వద్దగల పెద్దబావి వద్ద గంగపూజను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆలయ చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కమీషనర్ శ్రీనివాసరావు,సిఎం పిఎ మనోహర్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు జయరాంనాయుడు,వినయ్, నరేష్, పవన్ మహేష్, రాజ్‌కుమార్, శరవణ, జ్యోతీష్, కందస్వామి, ఆనంద్, మణి, కౌన్సిలర్లు సోమశేఖర్,జిమ్‌దాము, ఎంఆర్ సురేష్,సురేష్, నేతలు గోపీనాథ్, సత్యేంద్రశేఖర్, రవి, నాను, ఉమాపతి, హర్ష ధర్మతేజ,ప్రభాకర్, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్, అర్చకులు సోమశేఖర శాస్త్రి,పూజారి షణ్ముగం, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వి.కోట మండల మీట్

**వి.కోట, మే 5 ప్రభాతవార్త** వి.కోట మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ యువరాజ్ అధ్యక్షతన బుధవారం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశంకు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



బైరెడ్డిపల్లి, మే 5 ప్రభాతవార్త మండలంలోని చీలంపల్లె మీదుగా వెళ్లే జాతీయ రహదారి 4లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. ఎరగద్రేపల్లికి చెందిన నాగార్జున (36), గణేష్‌లు టువీలర్‌లో వెళ్తుండగా చీలంపల్లి వద్ద టమోటా లోడ్డుతో వెళ్తున్న మినీ లారీ ఢీకొంది. దీంతో నాగార్జున అక్కడికక్కడే మృతి చెందాడు. గణేష్, మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో పలమనేరు ఆస్పత్రికి తరలించారు. కాగా ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు

## గాలివాన బీభత్సం.. అరటిపంటకు నష్టం



**రామకుప్పం, మే 5 ప్రభాతవార్త** సింగసము ద్రం గ్రామంలో గాలివాన బీభతంతో అరటిపంటకు నష్టం వాటిల్లింది. సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్ష ం కురిసింది. దీంతో వృక్షాలు, మొక్క జొన్న, బీన్స్, టమోటాపంటలు, పూలతోటలు దెబ్బ తి న్నాయి. భాస్కర్ అనే రైతుకు చెందిన అరటితోట ధ్వంసమైంది. పలుచోట్ల మామిడి తోటల్లోని కాయలు నేలరాలాయి. దీంతో రైతులకు నష్టం వాటిల్లింది.

## ఘనంగా శ్రీ కోదండరామస్వామి ఉత్సవాలు



**శాంతిపురం, మే 5 ప్రభాతవార్త** మండల ంలోని తుమ్మిశి గ్రామంలో నెలకొన్న శ్రీ కోదండరామస్వామి ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. ఈ సందర్భంగా రామ కోటి కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ఆలయంకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు చంద్రప్ప నాయుడు, శేఖర్, నాగరాజు, రమేష్, బాలాజీ, ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో జాతర విజయవంతం

**– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్**

**కుప్పం, మే 6 ప్రభాతవార్త**



మండలంలోని జరుగు, సలార్లపల్లి వద్ద వెలసిన కురబ కులస్తుల దైవం శ్రీ కోడెల రాయస్వామి పెద్ద జాతర అందరి సహకారంతో విజయవంతంగా జరిగిందని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంకు నిధులు మంజూరు చేయడంతో పాటు జాతర నిర్వహణకు సిఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులు, మౌలిక వసతులను కలి ్పంచారన్నారు. సిఎంకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతరకు విచ్చేసి ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, విజయవంతంగా జాతర జరిగేందుకు సహకరించిన ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబుల సహకారం మరువలేనిదని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## సేవారత్న డా.మురుగన్ గంగజాతరకు రూ2 లక్షల విరాళం



**పలమనేరు, మే 5 ప్రభాతవార్త:** పలమనేరులో వైభవంగా జరిగే గంగజాతరకు గంటావూరు గంగమ్మగుడి చైర్మన్, సేవారత్న డా.మురుగన్ రూ.2 లక్షల విరాళం అందజేశారు. మంగళవారం గుడి చైర్మన్ శ్రీధర్‌నాయుడుకు ఇందుకు సంబంధించిన చెక్కును ఇచ్చారు. అలాగే గంగజాతర వరకు ప్రతిరోజూ గంగమ్మ మూల విగ్రహాన్ని వివిధ రకాల అలంకరణలకు అయ్యే ఖర్చు భరిస్తున్నారు. ఇక వన్నియ కుల క్షత్రియ సంఘం అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు మటన్ బిర్యాని పంపిణీ చేశారు. ఏప్రిల్ 30న గంగచాటు నుండి ప్రతిరోజు గంగమ్మ అక్కగారైన మారెమ్మగుడి వద్ద మహిళలు పొంగళ్ళతో హోరెత్తిస్తున్నారు. అమ్మవారికి నైవేద్యాలతో చీర సారెలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. గుడి ఆవరణలో కోళ్ళు. పొట్టేళ్ళు మేకపోతులు బలిదానాలు యధేశ్చగా సాగుతున్నాయి. జాతర వరకు ప్రతిరోజూ గంగమ్మగుడి, మారెమ్మగుడి వద్ద పండుగ వాతావరణం నెల కొంటోంది. రాత్రిళ్లలో భక్తుల జాతరణ నిమిత్తం వీధినాటకాలు జరుగుతున్నాయి. ఈ నెల 14న అమ్మవారి శిరస్సు ఊరేగింపు, 15న అమ్మవారి విశ్వరూప దర్శనం. 16న జలధి ఉత్సవంతో జాతర ముగుస్తుంది.

## స్వచ్ఛ రథం తనిఖీ



**బైరెడ్డిపల్లి, మే 5 ప్రభాతవార్త** ఆలపల్లె గ్రామపంచాయతీలో స్వచ్ఛ రథాన్ని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథం గురించి ప్రజల నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉన్నత ఆశయంతో చేపట్టిన స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో.ఉపేంద్రన్, డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి విజయంతో నేతల సంబరాలు



**రామకుప్పం, మే 5 ప్రభాతవార్త** మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం ఆటో సర్కిల్ వద్ద నేతలు కార్యకర్తలు టపాకాయలు పేల్చి ,కేక్ కత్తిరించి ఒకరికొకరు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ,జాతీయ బిజెపి అధ్యక్షులు నితిన్ ఆధ్వర్యంలో ఎలుకలు నిర్వహించి పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాల్లో బిజెపి విజయ ఢంక మోగిందన్నారు. భారతీయ జనతా పార్టీ జెండాతో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాణి జనార్దన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర నేత ఆంజనేయప్ప, జిల్లా నేత రాజసింహా, నేతలు రఘు, బియ్యం కుమార్, వెంకటేష్, ఆనంద్, శంకర్ నారాయణ, గోవిందు, అప్పస్వామి, కార్తీక్, మణికంఠ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కడ సభ్యురాలు



**శాంతిపురం, మే 5 ప్రభాతవార్త** శాంతిపురం మండలం మొరసనపల్లి పంచాయతీ పరిధిలోని నరసింహేపల్లి ఉపాధి పనులను కడ పిఎసి కమిటీ సభ్యురాలు సుగుణమ్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ వేసవిలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని అని తెలుసుకున్నారు. ప్రతిరోజు ఎంత కూలీ గిట్టుబాటు అవుతోందని సక్రమంగా డబ్బులు వ స్తున్నాయా అని అడిగి నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత జోరుగా జరుగుతాయని ఆమె పేరు కొన్నారు.

## శాంతి పురంలో బిజెపి నేతల సంబరాలు



**శాంతిపురం, మే 5 ప్రభాతవార్త** మండల కేంద్రమైన శాంతిపురంలో బిజెపి నేతలు మంగళవారం పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గజేంద్ర రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ కాశీనాథ్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించడం అది నరేంద్ర మోడీ తోనే సాధ్యమైందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో భారతదేశం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందడంతో పాటు అగ్రగామి దేశంగా నిలుస్తుందని వారు పిలుపునిచ్చారు. అనంతరం పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుమార్ నేతలు సారథి, చంద్రారెడ్డి నాగు, జనసేన మండలాధ్యక్షుడు కిషోర్, శ్రీనివాసులు, మురుగేష్, వెంకటేష్ ,మురళి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాన్ని సందర్శించిన డిఇవో



**చిత్తూరురూరల్, మే 5 ప్రభాతవార్త :** చిత్తూరు పట్టణం బిఎస్ కన్నన్ ప్రభుత్వపాఠశాల జిల్లా బాలభవన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాన్ని మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి రాజేంద్రప్రసాద్ సందర్శించారు. విద్యార్థులకు సులభమైన రీతిలో చిత్రలేఖనం, రంగుల కలయిన నేర్పాలని డ్రాయింగ్ మాస్టర్ రామచంద్రారెడ్డికి సూచనలు చేసారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు కూడా అభ్యసించాలని, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, కళలపట్ల పిల్లలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా బాలభవన్ పర్యవేక్షకులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలభవన్ పర్యవేక్షకులు కె రామచంద్రారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్లను గుర్తించిన పార్టీ డిడిపినే

**– వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవెళ్ల మురళీ**



**చిత్తూరురూరల్, మే 5 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలోనే వడ్డెర్లకు ఆదరణ, తగిన గుర్తింపు వుంటుందని వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ల మురళీ స్పష్టం చేసారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులై తొలిసారిగా చిత్తూరుకు వచ్చిన మురళికీ జిల్లా వడ్డెర సంక్షేమసంఘ అధ్యక్షులు రవీంద్రరాజుకు ఘనంగా ఆహ్వానం పలికి సత్కరించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీరామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులు మాత్రమే వడ్డెర్లను గుర్తించి ఆదరించారని, గత వైకాపా పాలనలో వడ్డెర కార్పొరేషన్‌కు ఒక్క పైసా నిధులను కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోని వచ్చి నేటివరకు రూ.132కోట్లను కేటాయించడం గొప్పవిషయమని, కుల చేతి వృత్తిదారులు సైతం వైకాపా పాలనలో నిర్వీర్యమయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి పాలనలో ఆదరణ 1,2 ద్వారా రూ. 150కోట్ల విలువ చేసే యంత్రాలు పనిముట్లను పంపిణీ చేసి ఆదుకొన్నారని, వడ్డెర కార్పొరేషన్, ఫెడరేషన్లకు జీవం పోసింది టిడిపేనని తెలిపారు. చిత్తూరులో వడ్డెర్ల ఆరాధ్యదైవమైన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని, పలు సమస్యలను జిల్లా వడ్డెర సంక్షేమసంఘ అధ్యక్షులు రవీంద్రరాజు ఆయన దృష్టికి తీసుకుపోగా చిత్తూరునగరంలో ఏర్పాటుచేయాలని సంఘ సమావేశంలో నిర్ణయించడం జరిగిందనీ, అనువైన స్థలాన్ని కేటాయించాలని కలెక్టరుకు వినతి పత్రం అందజేస్తానని మురళి పేర్కొన్నారు. చిత్తూరు ఎంపి, ఎమ్మెల్యేల సహకారంతో జిల్లాలోని వడ్డెర కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని దేవళ్ల మురళి హామి ఇచ్చారు. అలాగే వడ్డెర సంక్షేమ సంఘ రాష్ట్ర యువత విభాగం అధ్యక్షులు వైసి హరిబాబును నియమిస్తూ దేవళ్లమురళీ నియామక పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రప్ప, రాయలసీమ అధ్యక్షులు దేవళ్లశ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు దేరంగుల మకరందం, రాష్ట్ర యువత అధ్యక్షులు వైసి హరిబాబు, జిల్లా వడ్డెరసంక్షేమ సంఘ జిల్లా మహిళా విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ 2026 ఫలితాల్లో ప్రతిభ విద్యార్థుల ప్రతిభ



**చిత్తూరురూరల్, మే 5 ప్రభాతవార్త:** పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ ఎడ్యుకేషన్ అకాడమీ విద్యా ర్థులు విశేష ప్రతిభ కనబరచారని కరస్పాండెంట్ మునీశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ యోగానంద్‌లు తెలిపారు. వివిఎల్ యశ్వంత్ 120 మార్కులకు గాను 105మార్కులతో 1632 ర్యాంకు, టి లిఖిత్ 9680ర్యాంకు, నితీష్‌యాదవ్ 8897ర్యాంకు, ప్రేమ్ 9965, భూమిక 19246, యశ్వంత్ 23763ర్యాంకులు సాధించారన్నారు. చిత్తూరుపట్టణంలో 99శాతం ఉత్తీర్ణ సాధించడం ఏకైక సంస్థ ప్రతిభ ఎడ్యుకేషన్ అకాడమి అని పేర్కొన్నారు. కాగా విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌లతో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

# ఘనంగా ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం

**– చేతుల శుభ్రతపై ఆరోగ్య కార్యకర్తలు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి**
**– స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్**

తిరుపతి హెల్త్, మే 5, ప్రభాతవార్త




చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటే చాలా వ్యాధులు దరి చేరవని, ఈ అంశానికి ఆరోగ్య కార్యకర్తలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ప్రజలందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్ పిలుపునిచ్చారు. స్విమ్స్ కమ్యూనిటి మెడిసిన్, మైక్రోబయాలజి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటరమణ, కమ్యూనిటి మెడిసిన్ ఇన్‌చార్జి విభాగాధిపతి డాక్టర్ అంజు డి అదే, మైక్రోబయాలజి ప్రొఫెసర్, ఇన్‌ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ లీడ్ డాక్టర్ ఆర్.జయప్రద సంయుక్తంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో చేతులు శుభ్రం చేసుకోకుండా సాధారణ కాన్పులు చేయడంతో ఇన్‌ఫెక్షన్ల కారణంగా చాలావరకు ప్రసూతి మరణాలు సంభవించేవన్నారు. ఆ తరువాత క్రమక్రమంగా చేతుల పరిశుభ్రతపై అవగాహన పెరుగుతూ వచ్చిందని, కోవిడ్ అనంతరం చాలామంది ఈ అంశానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. మైక్రోబయాలజీ ప్రొఫెసర్ ఇన్‌ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ లీడ్ డాక్టర్ ఆర్.జయప్రద మాట్లాడుతూ ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ఆరు దశల్లో పాటించాల్సిన పద్ధతులను తెలిపారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఫ్యాకల్టీగా వ్యవహరించిన కమ్యూనిటి మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వై.భవాని స్వాగతోపన్యాసం చేశారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. నోబుల్ ఉజేష్ చేతుల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అంటు వ్యాధులలో 80 శాతం వరకు చేతుల ద్వారానే వ్యాపిస్తాయని, సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల ఫ్లూ, డయేరియా, కోవిడ్19 వంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా జాగ్రత్తపడవచ్చని తెలిపారు. ఈ డిపార్ట్ మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ సిబ్బంది ఎం. లక్ష్మి దేవి, ఎ.శోభా రాణి చేతుల పరిశుభ్రతకు సంబంధించి వీడియో, ఫొటోల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలను పలు గ్రూపులుగా విభజించి చేతుల పరిశుభ్రత విధానాలపై వర్క్‌షాప్ చేపట్టారు.

# జాతరలో సామాన్య భక్తులకే ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి విద్య, మే 5 ప్రభాత వార్త



తాతయ్యగుంట గంగమ్మ జాతరను పురస్కరించుకుని వడిబాల క్రతువు మంగళవారం ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన సతీమణి సత్యవతితో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈఓ జయకుమార్ ఎమ్మెల్యేకు దర్శన ఏర్పాట్లు చేశారు. వడిబాల క్రతువుతో గంగమ్మ జాతర ప్రారంభమైందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నెల 13వ తేదీన చంప నరకం తో జాతర ముగుస్తుందని ఆయన వెల్లడించారు. జాతర ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్, టిటిడి, తుడా సంయుక్తంగా పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తాళ్లపాక పెద్దగంగమ్మ, అంకాళమ్మ, వేశాలమ్మ ఆలయాలలో జరిగిన వడిబాల, అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ శారదా దేవి, ఈఓలు జయకుమార్, మునిశేఖర్, టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ ㅤ ㅤ ్మ, నరసింహ యాదవ్, సామంచి శ్రీనివాస్, టిడిపి నేతలు జెబి శ్రీనివాస్, పులుగోరు మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ ఆలయాల పాలకమండలి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జాతర ప్రారంభ వేడుకలను విజయవంతం చేశారు.

# పలువురు మంత్రులతో లారీ సుబ్బరాయుడు

చిట్వేలి, మే 5, ప్రభాతవార్త:



చిట్వేలి మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర టిడిపి కార్యాలయం నందు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు ఎమ్మెల్సీ ఆళ్లపాటి రాజేంద్ర ప్రసాద్ ను వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసినట్లు టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కాకర్ల లారీ సుబ్బరాయుడు తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు కరువైందని, పార్టీలో నెలకొన్న ఇబ్బందులను వారి దృష్టికి తెలిపినట్లు కాకర్ల తెలిపారు. కార్యక్రమంలో పుల్లంపేట మాజీ టిడిపి మండల అధ్యక్షులు నారాయణ, టిడిపి నాయకులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు

తిరుపతి హెల్త్, మే 5, ప్రభాతవార్త




ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్వీ వైద్య కళాశాలలో శ్వాసకోస విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో ఆస్తమా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎస్వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు ముఖ్య అతిథిగా విచ్చేశారు. రుయా ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ బి.మనోహర్, ప్రసూతి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రమీల అతిథులుగా విచ్చేశారు. ఆస్తమా అవగాహన సదస్సులో శ్వాసకోశ విభాగం వైద్యులు డాక్టర్ సుబ్బారావు,డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ అనుపమ, డాక్టర్ భరత్ ఆస్తమా వ్యాధి కారణాలు, లక్షణాలు, వైద్యం అందరికీ అర్థమయ్యే విధంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యమైనవి ఆస్తమా వ్యాధిలో శ్వాసనాళాల అంతర్భాగం లావు అవడం, శ్వాసనాళాల కండరాలు ఎక్కువగా సంకోచించడం, కఫం ఎక్కువగా తయారవడం వంటివి ఈ వ్యాధి ప్రధాన లక్షణాలుగా వివరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వైద్య విద్యార్థులు నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్ కౌన్సిల్ విద్యార్థులు, ప్రజలు సుమారుగా 400 మంది హాజరు అయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ స్పైరోమెట్రీ పరీక్షలు ఉచితముగా నిర్వహించబడినది. కార్యక్రమానికి ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డా. డి.ఎస్.ఎన్ మూర్తి, ఎముకలు కీళ్ల విభాగాధిపతి డాక్టర్ మధుసూదన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హైమావతి, జి ఎన్ ఎం కళాశాల ప్రిన్సిపాల్, నర్సింగ్ కళాశాల సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల సిబ్బంది, శ్వాస కోస వ్యాధుల విభాగ సిబ్బంది, యుజి,పిజి,, వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ సత్కారం

తిరుపతి కలెక్టరేట్, మే 5 ప్రభాతవార్త :






కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సారథ్యంలో, తిరుపతి జిల్లాలో నిర్వహించిన 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అన్ని మేనేజ్మెంట్లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మెమెంటోలు మరియు శాలువాలతో గౌరవించారు.

**విద్యా సంస్కరణలపై కలెక్టర్ అభినందన..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో గత రెండు సంవత్సరాల్లో విద్యాశాఖలో అనేక సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను "స్ట్రీమ్, మౌంటెన్, స్కై" విభాగాలుగా వర్గీకరించి వారికి అనుగుణంగా ప్రత్యేక బోధనా విధానాలు అమలు చేయడం, 100 డేస్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. మేనేజ్మెంట్ వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ శాఖల అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విక్రుతమాల కాలనీ వాసులకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు ఇవ్వండి



ఏర్పేడు,మే 5 ప్రభాతవార్తఏర్పేడు మండలం విక్రుతమాల పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ గృహాలలో నివస్తున్న నిరుపేదలకు రెసిడెన్సి సర్టిఫికేట్లను మంజూరు చేయాలని సిపిఐ సారథ్యంలో మంగళవారం తహశీల్దార్ రాజశేఖర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజశేఖర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో కాలనీలో తానే స్వయంగా సందర్శించి అక్కవ నివసిస్తున్న వారి వివరాలు సేకరించి రెసిడెన్సియల్ సర్టిఫికేట్లు జారి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి పి.మురళి, నియోజకవర్గ ఇన్‌చార్జి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి సిహెచ్ శివకుమార్, చారులత, జనార్ధన్,గోవర్ధన్, సత్యనారాయణ, శ్రీనివాసులురెడ్డి, బాబు, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు

# విఘ్నాలు తొలగించు స్వామీ

**–వేడుకగా చతుర్దశి పూజలు**



తిరుపతి, మే 5 ప్రభాతవార్త:తిరుపతి వినాయక సాగర్ లోని సంకల్ప సిద్ధి వినాయక ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థి పూజలు శాస్త్రోక్తకంగా జరిగాయి. ఈ రోజు ఉపవాసం ఉండి, గణేశుడిని పూజించడం వల్ల కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి శోభాయమానంగా అలంకరించి నైవేద్యం సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు సురేష్ స్వామి, ఆలయ ధర్మకర్త కొండేచంగారెడ్డి , కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, డిపి ఆనంద్ చంద్రబాబు నాయుడు, లోక ప్రభాకర్ నాయుడు ,మిట్టపల్లి బ్రహ్మానందం, ప్రసాద్, శాంతిప్రియ, రత్నజ, కినీశా రెడ్డి, తన్విష్ పాల్గొన్నారు.

# పాలిసెట్ ఫలితాలలో శశి విద్యాసంస్థల హవా

తిరుపతి విద్య మే 5 ప్రభాత వార్త



తనపల్లిలోని శశి విద్యాసంస్థల విద్యార్థులు పాలిసెట్ ఫలితాలలో మరోసారి అద్భుత ప్రతిభను కనబరిచి విజయపథంలో దూసుకెళ్లారు. ఈ సంవత్సరం ఫలితాలలో విద్యార్థులు సాధించిన ర్యాంకులు విద్యాసంస్థకు మరింత ప్రతిష్టను తీసుకువచ్చాయి. వివరాల్లోకి వెళితే, యన్. గిరీష్ 119 మార్కులతో తిరుపతి జిల్లాలో 2వ ర్యాంకును సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంకు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. అదే విధంగా దాడిబోయిన శ్యామంత్ శ్రీహర్ష 119 మార్కులతో జిల్లా 3వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 59వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటాడు. అర్జున్ 117 మార్కులతో మెరుగైన ర్యాంకును సాధించి విద్యాసంస్థకు గౌరవాన్ని తెచ్చాడు. అంతేకాకుండా, పలువురు ఇతర విద్యార్థులు కూడా ఉత్తమ మార్కులు సాధించి శశి విద్యాసంస్థల విజయ పరంపరను కొనసాగించారు. ఈ విజయాల నేపథ్యంలో విద్యాసంస్థలో ఆనంద వాతావరణం నెలకొంది. డైరెక్టర్లు బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి మాట్లాడుతూ విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శకత్వం కలిసివచ్చిన ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బూరుగుపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ లక్ష్మీ ㅤ ్మ సుప్రియ ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలను చేరుకోవాలని ఆకాంక్షి ㅤ ంచారు. ఇలాంటి ఫలితాలు సాధించేందుకు సంస్థలో ఆధునిక బోధనా విధానాలు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, తరచూ నిర్వహించే మాక్ టెస్టులు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. మొత్తంగా, పాలిసెట్ ఫలితాలలో శశి విద్యాసంస్థలు మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుతూ విద్యా రంగంలో ప్రత్యేక స్థానాన్ని మరింత బలపరచుకున్నాయి.

# పాలీసెట్‌లో శ్రీ గగన కోచింగ్ సెంటర్ ఘన విజయం

తిరుపతి విద్య, మే 5 ప్రభాత వార్త



పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఏపీ పాలీసెట్ 2026 లో స్థానిక భవాని నగర్ సర్కిల్ లో శ్రీ గగన కోచింగ్ సెంటర్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి తమ ప్రతిభను చాటారు. ఈ సంవత్సరం పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థి క్వాలిఫై కావడం సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచింది. విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు కేవలం ఉత్తీర్ణతతో మాత్రమే కాకుండా, మంచి ర్యాంకులతో కూడి ఉండటం విశేషంగా నిలిచింది. క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర సాధన, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, తరచూ నిర్వహించిన మాక్ టెస్టులు విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమయ్యాయి. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కరుణామూర్తి మాట్లాడుతూ మా సంస్థలో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి అర్హత సాధించడం ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉంది. విద్యార్థుల కృషికి తోడు తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిబద్ధత ఈ విజయానికి బలమైన పునాది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుత ఫలితాలు సాధిస్తూ మరింత మంది విద్యార్థులను ఉన్నత విద్యావకాశాల వైపు దారితీసే దిశగా సంస్థ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విద్యాభ్యాసంలో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ㅤ ంచారు. మొత్తంగా, ఏపీ పాలీసెట్ ఫలితాల్లో శ్రీ గగన కోచింగ్ సెంటర్ మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుతూ విద్యా రంగంలో ప్రత్యేక స్థానాన్ని మరింత బలపరచుకుంది.

# బాల బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...

రేణిగుంట, మే 5 ప్రభాతవార్త..

బాల బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కృష్ణవేణి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ ఇందిరానగర్ నందు రాస్ చైల్డ్ ఫండ్, ఐసిడిఎస్ సంయుక్తంగా బాల బాలికలకు అవగాహన కల్పించడం కోసం మంగళవారం కిషోర్ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసవి సెలవుల్లో బాలబాలికలకు తమ హక్కులను తెలియజేయడం కోసం కిషోరి వికాస కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ సందర్భంగా సిపిడిఓ కృష్ణవేణి మాట్లాడుతూ బాల బాలికలకు విద్య ప్రాముఖ్యత, పోక్సో తదితర చట్టాలపై అవగాహన, ఆర్థిక సాధి కారత,బాల్యవివాహాలు, పోషకాహారం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అతి ప్రతిష్టాత్మక కిషోరీ బాలవికాసం ను బాల బాలికలు వినియోగించుకుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి మంగళవారం గ్రామస్థాయిలో కిషోరి బాలబాలికలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారి హక్కులు చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. పేర్కొన్న అంశంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో బాలాజీ బాలవికాస్ సూపర్వైజర్ హేమావతి, అనంతలక్ష్మి ㅤ ్మ,కోఆర్డినేటర్లు నాగేంద్ర,భారతి, అంగన్వాడీ కార్యకర్తలు పెంచలమ్మ, రజని, కిశోర బాల బాలికలు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆస్తమా దినోత్సవం

తిరుపతి హెల్త్, మే 5, ప్రభాతవార్త



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) రెస్పిరేటరీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్‌లో ప్రపంచ ఆస్తమా దినోత్సవం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్, రెస్పిరేటరీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అనూష, సీనియర్ రెసిడెంట్ డా. సాయి సంహిత క్రిష్ణ, జూనియర్ రెసిడెంట్ డా. సాయిశ్రీ హర్ష సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ ఆస్తమా ఎంచుకున్న 2026 ప్రపంచ ఆస్తమా దినోత్సవ థీమ్ ఆస్తమా ఉన్న ప్రతి ఒక్కరికీ యాంటీ ఇన్ఫ్లమేటరీ ఇన్హలర్ల లభ్యత ఇప్పటికీ అత్యవసరం ఆస్తమా అనేది ఊపిరితిత్తులకు సంబంధించిన ఒక సాధారణ వ్యాధి, అస్తమా లక్షణాల వలన శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని, ఆస్తమా ఉన్న రోగులందరికీ సరైన మందులు, ముఖ్యంగా పీల్చే కార్టికోస్టెరాయిడ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన అత్యంత ఆవశ్యకతను నొక్కి చెబుతుందన్నారు. రెస్పిరేటరీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అనూష మాట్లాడుతూ ఆస్తమా ఉన్న పిల్లలు, పెద్దలలో శ్వాసకోస సమస్యలపై అప్రమత్తత పెంచడం, సకాలంలో నిర్ధారణ మరియు చికిత్స అవసరం అని, ముఖ్యంగా ధూళి, పొగ, ఆయాసం, పెంపుడు జంతువుల వలన, చల్లని గాలి వంటివి ఆస్తమాకు కారణమవుతాయని, ఆస్తమా లక్షణాలు ఉన్నవారు సకాలంలో వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెస్పిరేటరీమెడిసిన్ విభాగపు వైద్యులు యుజి, పిజి వైద్య విద్యార్థులు, సిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.

# కదులుతున్న రైలు నుండి పడి కాలు కోల్పోయిన యువకుడు

రేణిగుంట, మే 5 ప్రభాతవార్త

రేణిగుంట తిరుపతి రైల్వే మార్గంలోని రేణిగుంట వసుంధర నగర్ ఆర్చి గేటు ఎదురుగా రైల్వే తూము వద్ద మంగళవారం రేణిగుంట నుండి తిరుపతి వెళ్తున్న రైలు నుండి పడి గణేష్( 30) మడిమ వరకు కాలును కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే గణేష్ అనే యువకుడు హరిప్రియ ఎక్స్‌ప్రెస్ నందు రేణిగుంట వైపు నుండి తిరుపతికి వెళుతుండగా ప్రమాదవశాత్తు రైలు నుండి పడి కాలు మడిమ వరకు శరీరం నుండి వేరైంది. సమాచారం అందుకున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వెంకటేష్ డ్రైవర్తో 108 అంబులెన్స్ లో హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. గాయపడిన యువకుడి మడిమపై భాగంలో రక్తస్రావం జరక్కుండా ప్రథమ చికిత్స చేశారు. ఏమాత్రం ఆలస్యమై ఉన్న తీవ్రంగా రక్తస్రావం జరిగి అక్కడికక్కడే చనిపోయేవాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ప్రథమ చికిత్స అనంతరం అతనిని 108 సిబ్బంది మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వచ్చి

# తిరుపతి డివిజన్

# హత్యకేసులో నిందితులు అరెస్ట్

తిరుపతి,మే 5ప్రభాతవార్త:



తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు ఆభరణాల కోసం ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలిని హత్య చేసిన ఘటనలో తిరుపతి జిల్లా పోలీసులు కేసును ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి గిల్ట్ నగలు,14 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మంగళవారం మధ్యాహ్నం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో నివసిస్తున్న ఒంటరి వృద్ధురాలు టి. లోకేశ్వరి (62) ఈ నెల 1వ తేదీ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో హత్యకు గురయ్యారు. మరుసటి రోజు ఉదయం ఆమె నిద్రలేవకపోవడంతో బంధువులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె మృతదేహం కనిపించింది. మొదట హైబీపీ కారణంగా మరణించి ఉండవచ్చని భావించినప్పటికీ, శరీరంపై గాయాలు కనిపించడం, అదే ఇంటి వద్ద అద్దెకు ఉంటున్న రెడ్డప్ప ,మహాలక్ష్మి ㅤ ్మ కనిపించకపోవడంతో అనుమానపడ్డారు. ఈ కేసులో తిరుపతి రూరల్ సిఐ మద్దయ్యాచారి, ఎస్ఐలు, సాంకేతిక బృందాలు సమన్వయంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి

**–సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి**

తిరుపతి,మే 5 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన అకాల వర్షంతో మామిడి రైతాంగానికి తీవ్రమైన నష్టం జరిగిందని వేలాది టన్నుల మామిడి పంట పిందెలు రాలిపోయాయని, మామిడి రైతాంగానికి కోలుకోలేని దెబ్బ అని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ,ఎరువులుధరలు భారీగా పెరిగాయని సబ్సిడీతో ఇచ్చేటువంటి పరిస్థితి లేదని అన్నారు. అప్పు లు చేసి పంట ను బిడ్డల మాదిరిగా చూసుకుని పురుగు మందులు కొట్టించి కాపు కాశి పంట దిగుబడి వస్తుంది గత ఏడాది కాకుండా ఈ ఏడాది అయినా మామిడి పంటకు మంచి రేటు పలుకుతుంది అప్పులు తీరిపోతాయి అన్న ఆశతో ఉన్న రైతాంగం పై అకాల వర్షం మామిడి రైతులను కోలుకోలేని దెబ్బ తీసిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వి ఆర్ ఓ లతో సర్వే చేయించి రైతాంగానికి అండగా ప్రభుత్వం నిలబడాలని కోరారు. లేనిపక్షంలో మామిడి రైతాంగం తీవ్రమైన అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకొనవలసిన పరిస్థితి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# జీవన నైపుణ్యంపై కిషోర బాల బాలికలకు అవగాహన

విజయపురం, మే 5 ప్రభాతవార్త:




మండలంలోని జగన్నాథపురం సచివాలయంలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిషోర బాల బాలికలకు జీవన నైపుణ్యం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి మాట్లాడుతూ కిషోర బాల బాలికలకు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తీసుకోవాల్సిన తగిన సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చాముండేశ్వరి, జ్యోతిలక్ష్మి, జి.అముద, జి.దుర్గ, టి.తేజోవతి, పలువురు కిషోర బాల బాలికలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంకటహరచతుర్థి హోమాలు

శ్రీకాళహస్తి,మే5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం అంజని వినాయక ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో సంకటహరచతుర్థి హోమాలు నిర్వహించారు. గతంలో ఆలయం మాత్రమే నిర్వహించే ఈ హోమాలను ప్రస్తుతం భక్తుల భాగస్వామ్యంతో ఇఓ సేవగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం ఇక్కడ ఆలయ అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాస్ గురుకుల్ పర్యవేక్షణలో హోమాలు ఏర్పాటు చేసారు. ఆలయ చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్ హాజరు కాగా అర్చకులు హోమాలను ఏర్పాటు చేసారు. వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా చైర్మెన్ చే సంకల్పం చేయించారు. తరువాత పూజలు నిర్వహించారు. వినాయక వ్రతాన్ని చదువుతో శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. తరువాత పూర్ణాహుతి నిర్వహించారు. హోమాల పూర్ణాహుతి తరువాత చైర్మెన్‌తో పాటు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందించారు

# కన్నుల పండువగా చెన్నకేశవుని పార్వేట ఉత్సవం

శ్రీకాళహస్తిరూరల్,మే 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరులో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పార్వేట ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. సప్పరంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జనార్ధన్‌శర్మ సూచనలతో ఆలయ పూజారి పార్వేటను ప్రారంభించారు. ఈ ఉత్సవాన్ని స్వామి అమ్మవార్లు పర్యటించే ప్రాంతాలు పండగ వాతావరణం కల్పించారు. స్వామి అమ్మవార్లను బోయిలు మోసుకుంటూ విశాలాక్ష్మమ్మ నగర్, బృందమ్మ కాలనీల ప్రజలకు దర్శనమిచ్చారు. ఏడాదిలో ఒక సారి తమ ప్రాంతాలకు స్వామి అమ్మవార్లు వచ్చే సందర్భంగా గ్రామాల్లో మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. ప్రతి ఇంటి ముందు సంప్రదాయబద్ధం ముగ్గులు వేసి స్వాగతం పలికారు. ఇంటింటి వద్ద హారతులచ్చి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి అమ్మవార్లు తిరిగి వచ్చి నాలుగమాడావీధుల్లో గ్రామస్తులకు దర్శనమిచ్చారు.

# శ్రీకాళహస్తిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు

శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని వ్యాపారస్తులు కలసి ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కొత్త కమిటి బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్తకమిటి ప్రమాణ స్వీకారం సరస్వతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసినట్లు కొత్తగా నామినేట్ చేసిన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు అధ్యక్షులు ముచ్చేలి సరేంద్రబాబు(చిట్టి) మంగళశారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి హాజరు కానున్నారు. విశిష్ట అతిథులుగా తిరుపతి జిల్లా ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు కె.వి.చౌదరి, కార్యదర్శి కె.రఘురామిరెడ్డి, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మోహన్‌కుమార్‌రాజు, గౌరవ సలహాదారు టి.మల్లికార్జున్‌లు హాజరౌతారని సభకు తిరుపతి జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు తబ్జుల సుబ్బరామగుప్తా (రామూ) అధ్యక్షత వహిస్తారని తెలిపారు.

# అమందూరులో కిషోర వికాశం

ఏర్పేడు,మే 5 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం ఆమందూరు అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం కిషోర వికాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఐసిడిఎస్ పిడిపిఓ కృష్ణవేణి ఆదేశాలతో కిషోర బాలికలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. జూన్ 12 వరకు ప్రతి మంగళ,శుక్రవారాల్లో కిషోర బాలికలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. బాలికలకు విద్య ప్రధాన్యాత, వ్యక్తిగత ఆరోగ్యం, జీవన నైపుణ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ కె.రత్నమ్మ, మహిళా పోలీస్ రేణుక, అంగన్‌వాడి కార్యకర్తలు సుమతి, ఎ.సునీత, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థికి వితరణ

శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థి పబ్లిక్ పరీక్షల్లో శ్రీకాళహస్తికి మొదటి స్థానం జిల్లాలో ంరెండవ స్థానం సాధించిన సాయి పూజితను మంగళవారం సంఘసేవకులు డాక్టర్ యల్లం పాటి కోటేశ్వరబాబు సత్కరించారు. శ్రీకాళహస్తి ఖ్యాతిని చాటిన సాయి పూజితను కోటేశ్వరబాబు రూ.5వేలు నగదుతో పాటు శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించారు. రాబోవు రోజుల్లో ఇంకా మంచి ఫలితాలతో శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని ఆశీర్వదించారు.

# పోలేరమ్మ జాతరకు భారీ బందోబస్తు: డిఎస్పీ

సూళ్లూరుపేట, మే 5 ప్రభాతవార్త: పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరను పురస్కరించు కుని పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు మంగళవారం వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, జాతర ప్రశాంతంగా ముగిసేలా మొత్తం 300 మంది సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బందోబస్తులో భాగంగా సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ, నాయుడుపేట సీఐ సంగమేశ్వరరావు, నాయుడుపేట టౌన్ సీఐ టి.వెంకటేశ్వర్లు వెంకటగిరి సీఐ ఎం.రోశయ్యలతో కూడిన నలుగురు సీఐల బృందం పర్యవేక్షణలో 15 మంది ఎస్సైలు బాధ్యతలు నిర్వహిస్తారని చెప్పారు. వీరితో పాటు 260 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా 25 మంది మహిళా పోలీసులు విధుల్లో ఉంటారన్నారు. జాతర జరిగే ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని, భక్తులు పోలీసులకు సహకరించి జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

**శ్రీ పోలేరమ్మ జాతరకు బాణాసంచా వితరణ :** పట్టణంలో బుధవారం జరుగునున్న గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవ కార్యక్రమంలో వినియోగించే 1,40,000 రూపాయల విలువచేసే బాణాసంచా వస్తువులను టిడిపి నేత, ఎస్.జే జెవెలరీస్ అధినేత పొట్లపూడి రాజేష్, యాదవ సంక్షేమ సంఘం నాయకులు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ



సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవంలో ఉపయోగించే బాణా సంచా వస్తువులను విరాళంగా అందజేసిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిత్యా కృష్ణా రెడ్డి, వినుకొండ ధనంజయ, యాదవ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



**విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు:** ఈ నెల 6వ తేదీన జరగ నున్న నాయుడు పేట గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతరలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ నాయుడుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వివరప్రసాద్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం సాయంత్రం నాయుడుపేట విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన ఆయన మాట్లాడారు. జాతరలో విద్యుత్ సరఫరా కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అపసృతులు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట విద్యుత్ శాఖ ఏఈలు ఎన్ శివశంకర్, హరికృష్ణ, అనిల్ కుమార్, పలువురు లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతో...గంగ జాతరను నిర్వహిద్దాం

**-ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి**



తిరుపతి,మే 5ప్రభాతవార్త: అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, పాలకమండలి సమన్వయంతో పనిచేసి తాతయ్యగుంట గంగజాతరను ఘనంగా నిర్వహిద్దామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. గంగజాతర ఏర్పాట్లపై మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఇంచార్జి కమిషనర్, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. గంగమ్మ తల్లి విశ్వరూప దర్శనం చివరి రోజు వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంగ జాతర లో ఎవరికీ కేటాయించిన విధులను వారు చక్కగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలతో పాటు, నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా పలు ప్రాంతాల్లో త్రాగునీరు సౌకర్యం, మజ్జిగ పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులతో కలసి సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో బాణాసంచా నిషేదించామని, అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల క్యూ లైన్ల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఉంచకుండా పార్కింగ్ స్థలాల్లో ఉంచేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచంచారు. ఆలయ పరిసరాల్లో వచ్చిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ఇశ్యాంసుందర్, తుడా ఎస్.ఇ.రవీంద్ర, డిఎస్పీలు భక్తవత్సలం, కొండయ్య, ఆలయ ఈ.ఓ.జయ కుమార్, ఎంఇలు తులసి కుమార్, గోమతి, ఆరోగ్యఅధికారి డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, టిటిడి, ఆర్టిసి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల మట్టం పెరుగుదలకు చర్యలు : కలెక్టర్

చిత్తూరు, మే 5 ప్రభాతవార్త: జిల్లాలో జలధార-జల భద్రత కింద చేపడుతున్న పనులతో భూగర్భ నీటి మట్టం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ అధికారులతో జలధార-జల భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నీటి వనరుల నిల్వలు పెంచడానికి, నీటిని సంరక్షించడానికి, సాగునీటి వ్యవస్థ బలోపేతం చేయడానికి ప్రణాళికలు తోడ్పడాలన్నారు. ప్రతి మండలంలో వున్న అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పరిశీలించి వాటికి సంబంధించిన ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్దరించారా! లేదా! అనే విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఆరు నెలల్లో భూగర్భ జలాలు సుమారు ఆరు మీటర్ల వరకు తగ్గిన నేపథ్యంలో రానున్న నెలల్లో వర్షపాతం తక్కువగా వుంటే అవకాశం వుండటంతో భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి జలధార-జలహారతి కార్యక్రమంను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ సమస్యలను సంబంధిత తహసిల్దార్లు పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలగించి వర్షపు నీరు తిరిగి చెరువుల్లో చేరేలా ఫీడర్ కాలువలను పునరుద్దరించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్, డ్వామా పిడి రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వరరాజు, గ్రౌండ్ వాటర్ డిడి గోవర్ధన్, ఎంపిడిఓలు, డ్వామా ఎపిడిలు, డ్వామా ఎపిఓలు, ఇరిగేషన్ ఎఇలు, అధికారులు పాల్గొన్నారు.

## తారసపడ్డ దేవాంగ పిల్లి



చిట్వేలి, మే 5 ప్రభాతవార్త: చిట్వేలి మండల పరిధిలోని అనుంపల్లి చెక్‌పోస్ట్ వద్ద సోమవారం దేవాంగ పిల్లిని స్థానికులు గమనించడంతో ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలియపరిచారు. ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాసులు, ఎఫ్ బి ఓ కరిముల్లా కూటాలమర్రి అడవి ప్రాంతంలో సురక్షి తంగా వదిలిపెట్టినట్టు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంగా ఉన్న గ్రామాలలోకి పలు జంతు జాతులు వస్తుంటాయని ప్రజలు వాటికి ప్రమాదాన్ని తలపెట్టకుండా తమ దృష్టికి తీసుకురావాలని అటవీ శాఖ అధికారులు ప్రజలకు

## ఘనంగా శ్రీ తిరుపతి గంగమ్మకు అభిషేకం



కుప్పం, మే 5 ప్రభాతవార్త: జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ జాతర చాటింపు సందర్బంగా అమ్మవారికి ఆలయంలో మంగళవారం పెద్ద ఎత్తున అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ఈసందర్బంగా విశేషంగా అలంకరించారు. ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆలయ చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, స్థానిక నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు.మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం మహిళా భక్తులతో నిండిపోయింది. అమ్మ వారికి అంబలిపోసేందుకు మహిళలు పెద్ద ఎత్తున ఆలయంకు తరలివచ్చి భక్తి శ్రద్దలతో అంబలి పోశారు. కార్యక్రమాల్లో కమీషనర్ శ్రీనివాసరావు,సిఎం పిఎ మనోహర్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు జయరాంనాయుడు,వినయ్, నరేష్, పవన్ మహేష్, రాజ్‌కుమార్, శరవణ, జ్యోతీష్, కందస్వామి, ఆనంద్, మణి, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము, ఎంఆర్ సురేష్,సురేష్, నేతలు గోపీనాథ్, సత్యేంద్రశేఖర్, రవి, నాను, ఉమాపతి, హర్ష ధర్మతేజ,ప్రభాకర్, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, బిజెపి ఇన్‌చార్జ్ తులసినాథ్,అర్చకులు సోమశేఖరశాస్త్రి,పూజారి షణ్ముగం, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు సారె



తిరుపతి,మే 5ప్రభాతవార్త: తిరుపతి గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం ఈ సందర్బంగా అమ్మవారిని ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, ఆలయ మాజీ చైర్మన్ ఆర్‌సిమునికృష్ణ తదితరులు అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. జాతరలో ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. అమ్మవారికి పూలు,పండ్లు సమర్పించారు.

## శ్రీరామ్‌నగర్‌లో చోరీ



శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని శ్రీరామనగర్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపుల తాళాలు పగుల గొట్టి చోరీకి పాల్పడ్డారు. కాలనీ చెందిన భక్తవత్సలయ్య కుటుంబసభ్యులతో సోమవారం సమీపంలోని బత్తినయ్య కోనలో వెలసిన బత్తినయ్య కొండకు వెళ్ళారు. అక్కడ సోమవారం రాత్రి నిద్ర చేయటం అలవాటు. ఇంటికి తాళాలు తగిలించి వెళ్ళారు. శ్రీకాళహస్తిలో కొందరు ఆకతాయిలు ఇంట్లో మనుషులు లేని సమయాన్ని గుర్తిస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. మంగళవారం ఉదయం భక్తవత్సలయ్య కుటుంబం కోన నుంచి తిరిగి రాగా ఇంటి బీగాలు పగుల గొట్టి ఉండటాన్ని గుర్తించి లోపలకు వెళ్ళి చూడగా ఒరెండు బీరువాలను తెరచి ఉండటంతో గొల్లుమన్నారు. పరిశీలించగా సుమారు పది సవర్ల బంగారు నగలతో పాటు నగదు రూ.2.4లక్షల నగదు మాయమైనట్టు గుర్తించారు. సంఘటన తెలిసిన వెంటనే అర్బన్ పోలీసు సిఐ ప్రకాష్‌కుమార్ ఎస్ఐ సుబ్బారెడ్డి హేమాద్రిలు అక్కడకు చేరుకున్నారు. తిరుపతి నుంచి క్లూటీంలను రప్పించారు. అనుమానితులను అదుపులో తీసుకున్నట్లు సమాచారం భక్తవత్సలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి అధికారంతో... ప్రజాస్వామ్యానికి పాతర



తొట్టంబేడు,మే 5 ప్రభాతవార్త: రాష్ట్రాల్లో అధికారం కోసం బిజెపి ఎన్నికల యంత్రాం గాన్ని తమ గుప్పిట పెట్టుకొని ప్రజలతో సన్నిహితంగా ఉండే నాయకులను కట్టడి చేస్తూ తమ ప్రభం జనం అని చాటుకోవటం ప్రజాస్వామ్యానికి పట్టిన దుర్గతి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎస్ బత్తెయ్య నాయుడు అన్నారు. మంగళ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెంగాల్‌లో ఐదేళ్ల నుంచి మమత ను కట్టడి చేయటానికి క్షేత్ర స్థాయిలో కనక వర్షం కురిపించి సెంట్రల్ ఫోర్సు ను రంగంలో దించి మమతను కనీసం ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌లలోకి కూడ వెళ్ళనీయకుండా నివారించటం గమనిస్తే భారత దేశంలో ప్రజాస్వామ్యంకు బిజెపి పాతర వేసి తమ సొంత స్వామ్యాన్ని నడుపుతున్నారని ధ్వజమెత్తారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో లేకపోయినా మూడింట రెండొంతులు మెజారిటితో అధికారంలోకి వచ్చామన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

తిరుపతి కలెక్టరేట్, మే 5 ప్రభాతవార్త : అమరావతి, రాష్ట్ర సచివాలయం సిసిఎల్ఎ కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంగళవారం 22 A, రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు, డిజిటల్ రీ సర్వే రిజిస్టర్,ప్రజా సానుకూల అవగాహన, పి జిఆర్ఎస్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు సంబంధిత స్పెషల్ కార్యదర్శులు తదితర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశము నిర్వహించారు. తిరుపతి జిల్లా నుంచి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, తిరుపతి, కాళహస్తి ఆర్‌డిఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానంతో విశ్వం విజయం





తిరుపతి విద్య, మే 5 ప్రభాతవార్త: తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం విద్యా సంస్థలలో 2026 సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షకు శిక్షణ పొందిన విద్యార్థులు 100 శాతం అర్హత సాధించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో వెల్దుర్తి మొక్షి త్ 120కి 120 మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకొని విశ్వం విద్యా సంస్థల ప్రతిష్టను మరింత పెంచారు. జీ. భరణి 118/120 మార్కులు సాధించగా, ఈ. ముని శంకర్, బి. హర్షిత్, కే. హర్షవర్ధన్, ఎన్. హాసిని, కె.పవ్యశ్రీ తదితరులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. సబ్జెక్టుల వారీగా మాథ్స్‌లో 50/50, ఫిజిక్స్‌లో 40/40, కెమిస్ట్రీలో 30/30 మార్కులు సాధించి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా విద్యార్థులు సాధిస్తున్న అద్భుత ఫలితాలతో రికార్డులు సృష్టించడం కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే 2026 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో విశ్వం టాలెంట్ స్కూల్ విద్యార్థిని కే. గీతిక 300 మార్కులకు 285 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## శ్రీ వేదనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



నాగలాపురం, మే 5 ప్రభాతవార్త: నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామి ఆలయంలో 5వ రోజు మంగళవారం పక్షిరాజైన గరుత్మంతుని వాహనం పై శ్రీ వేదనారాయణస్వామివారు వైభవంగా ఊరేగింపుగా బయలుదేరారు. ఈ పవిత్ర గరుడ వాహన సేవను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి రావడం జరిగింది. గరుడసేవకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారన్న దృష్టిలో ఉంచుకుని నాగలాపురం ఎస్ఐ సునీల్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు శాంతి భద్రతలను పాటిస్తూ స్వామివారి దివ్య దర్శనాన్ని పొందాలని ఆలయ అధికారులు సూచించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## అకాల వర్షం...పెను గాలుల బీభత్సం!



ఓబులవారిపల్లి, మే 5 ప్రభాతవార్త: ప్రతి ఏటా రైతు కంట కన్నీరు మిగులుతుంది అటు ప్రకృతి ఇటు దళారీ వ్యవస్థ రైతు నడ్డి విరుస్తోంది. ఆరుగాలం కష్టపడి, పంట పండిస్తే ఆ పంట దిగుబడి రాకముందే ప్రకృతి వైపరీత్యాలుతో రైతన్న తీవ్రంగా నష్టపోయి అప్పులు ఊబిలో కూరుకు పోతున్నారు. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలంలో రాళ్లచెరువుపల్లి, పాపిరెడ్డిపల్లి, పెద్దవరంపాడు గాజుల కోయికోట ప్రాంతాలలో పెనుగాలు భారీ వర్షాలతో కూడిన గాలులతో అరటి తోట మరియు మామిడి తోటలు ధ్వంసం అయ్యాయి కొన్నిసార్లు నిట్ట నిలువునా అరటి తోటలు నేలకొరిగాయి. ఉదయాన్నే ఇవి చూసిన రైతు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు రైతులకు పండ్ల తోటలకు నష్టపరిహారం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం : సిఎండి శివశంకర్

తిరుపతి,మే 5ప్రభాతవార్త: దక్షి ణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పిడిసిఎల్) పరిధిలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం సంస్థ పరిధిలో మొట్ట మొదటిసారిగా 30 విద్యుత్ ఉద్యోగుల యూనియన్లు/అసోసియేషన్ల ప్రతి నిధులతో సిఎండి శివశంకర్ లోతేటి సమావేశాన్ని నిర్వహించారు. సిఎండి మాట్లాడుతూ ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పిస్తు న్నామని తెలిపారు. సంస్థ పరిధిలోని యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు కేవలం ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా సంస్థ అభివృద్ధికి కూడా తమవంతు చేయూ తను అందించాలని సూచించారు. అంతేకాకుండా సంస్థలో అనవసర వ్యయాన్ని తగ్గించుకుంటూ, సంస్థ ఆర్థిక పురోభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామ మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో యూనియన్లు, అసోసియేషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్ల సంస్థ కృషిని అభినందించారు. సంస్థ చరిత్రలో అన్ని యూనియన్లు, అసోసియేషన్లతో కలిపి ఉద్యోగుల సమస్యల పరిష్కారం, విధానపరమైన నిర్ణయాల అంశంపై సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ పరంపర ఇలాగే కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు సిహెచ్ రామచంద్ర రావు, జె.రమణా దేవి, ఎన్. శోభా వాలెంటీనా, కె.ఆది శేషయ్య, ఆర్.పద్మ, ఎం.మురళీకుమార్, ఎం.ఉమాపతి, కె.సంపత్ కుమార్, ఎస్.రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కే.జనార్దన్ నాయుడు, యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## రాజస్థాన్ సేవ సంఘంచే నేత్ర వైద్య శిబిరం



సూళ్లూరుపేట, మే 5 ప్రభాతవార్త: సూళ్లూరుపేట లోని రాజస్థాన్ సేవ సంఘం, చెన్నై మెట్రో మహావీర్ క్లబ్, అరవింద్ నేత్రాలయ తిరుపతి వారి సహకారంతో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. స్థానిక జైన్ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన ఈ శిబిరంలో 108 మంది కంటి రోగులను పరీక్షించి అందులో 55 మందికి ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. నెలలో ప్రతి మొదటి మంగళవారం నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వినియోగించు కోవాలని స్థానిక రాజస్థాన్ సేవా సంఘం వారు తెలిపారు.

## 12,13న జువ్వలపాలెంలో శ్రీ పోలేరమ్మ జాతర



నాయుడుపేట, మే 5 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెం గ్రామ శక్తి శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవం వైభవంగా జరగనుంది. 43 ఏళ్ల అనంతరం నిర్వహిస్తున్న శ్రీ పోలేసమ్మ జాతర మహోత్సవ ఏర్పాట్లను గ్రామస్తులు ఇప్పటికే పూర్తి చేశారు. ఈ నేపద్యంలో మంగళవారం రాత్రి అమ్మవారి జాతర 2వ చాటింపు సందర్భంగా ఉదయం శ్రీ పోలేరమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్దలతో పొంగళ్ళు పెట్టి, అంబళ్లు పోసి, గ్రామంలో అంబళ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, గోవా మాధవయ్య, గోవా మునిరత్నం, బిరదవాడ నారాయణ, మల్లాం రవికుమార్ ముత్యాల మణి, పెమినేటి రాము, బిరదవాడ మల్లికార్జున్, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 27న నుండి కరిమాణిక్య స్వామి బ్రహ్మోత్సవం



నాయుడుపేట, మే 5 ప్రభాతవార్త: నాయుడుపేట లోని తుమ్మూరు గ్రామంలోని వెలసి ఉన్న శ్రీ శ్రీ కరిమాణిక్య స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో ఈ నెల 27వ తేదీ నుండి జరుగుతుందని సన్నారెడ్డి బాలసుబ్రమణ్యం రెడ్డి తెలియజేశారు. ఈ నెల 27వ తేదీ మొదలు జూన్ 6వ తేదీ వరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వేలాదిగా వచ్చే భక్తులతో కనులవిందుగా ఉంటుందని అన్నారు. అనంతరం చివరి రోజున శ్రీస్వామి వారు తుమ్మూరు లోని మాడవీధులలో రథోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ మహత్తర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో వేద పండితులచే శాస్త్రోత్వంగా జరుగుతుందని సన్నారెడ్డి బాలసుబ్రమణ్యం రెడ్డి తెలిపారు.

## టిబి ముక్తభారత్ అభియాన్ 2.0





తడ, మే 5 ప్రభాతవార్త: టీబీ వ్యాధి రహిత దేశంగా భారతదేశాన్ని మార్చాలన్న లక్ష ్యంతో ప్రధాన మంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ 2.0 కార్యక్రమానికి దేశవ్యాప్తంగా శ్రీకారం చుట్టారని తడ పిహెచ్ మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అందగుండాల గ్రామంలో సోమవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి టిబి వ్యాధిగ్రస్తులకు చెస్ట్ ఎక్రే పరీక్షలు నిర్వహించారు. టీవీ ప్రాథమిక లక్షణాలు ఉన్నవారికి గుర్తించి వారికి క్రమ పద్ధతిలో పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం జరుగుతుందని అదే విధంగా రోగులకు పోషకాహార కిట్లు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడ ఎంపీడీవో శేఖర్ నాయక్ టిడిపి నాయకులు పర్వత రెడ్డి కోటీశ్వర్‌రెడ్డి హెల్త్ సూపర్వై మైధిలి సలీం టీబీ సూపర్వై బాలమ్మ, భవ్య ఏడుకొండ, భార్గవి, రజియా, ఏఎన్ఎం సుప్రజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి : సిడిపిఓ



వెంకటగిరి, మే 5 ప్రభాతవార్త: కిషోర్ బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సిడిపిఓ శంషాబాద్ బేగం తెలిపారు. కిశోర వికాసం పై విద్యార్థులకు వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కిషోర్ వికాసంలో భాగంగా బాలికలు బాలురకు ఆరోగ్యంపై పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు చెప్పారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని చెప్పారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా... ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన : ఎమ్మెల్యే



వెంకటగిరి, మే 5 ప్రభాతవార్త: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్థలాలను ఇప్పించే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పట్టణంలో రెండు సెంట్లు, మండలాల్లో మూడు సెంట్లు భూమిని ఇస్తామని తెలిపారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఆనంద్, ఎంఈఓ బాబయ్య, బీరం ప్రదీప్, వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

వెంకటగిరి, మే 5 ప్రభాతవార్త : వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని సుజాత తెలిపారు. ట్రాక్టర్లు, స్ప్రేయర్, వ్యవసాయ యాంత్రికరణ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూమి కలిగిన రైతులు, 2024-25వ సంవత్సరంలో వ్యవసాయ పనిముట్లు తీసుకొని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## చెరువులో జారిపడి విద్యార్థి మృతి



ఏర్పేడు, మే 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని కందాడు గ్రామంలో మంగళవారం నాలుగో తరగతి చదివే విద్యార్థి మృతి చెందాడు. గ్రామానికి చెందిన జి.చిన్నబ్బ చిన్న కుమారుడు జి.రవితేజ (9) ప్రమాదవశాత్తు చెరువులో పడి ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కందాడు గ్రామం శనపగుంట ఎస్టీ కాలనీకి చెందిన రవితేజ స్థానికి ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడని, మంగళవారం ఉదయం ఆడుకుంటూ గ్రామంలోని చిన్న చెరువు వద్దకు వెళ్ళాడన్నారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా కాలు జారి నీటిలో పడిపోయాడని, గమనించిన స్థానికులు బాలుడిని తీసేలోపే మృతి చెందినట్లు వివరించారు. రవితేజ మృతితో శనపగుంట ఎస్టీ కాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి.

## వర్సిటీ విద్యార్థులకే...కేంద్రాలు కేటాయించాలి



తిరుపతి విద్య, మే 5 ప్రభాతవార్త: విద్యా,పరిశోధనలకు నిలయంగా ఉండాల్సిన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇప్పుడు పూర్తిగా పరీక్షల కేంద్రంగా మారిపోతోందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుబంధ కళాశాలల విద్యార్థులందరికీ యూనివర్సిటీ ఆవరణలోనే పరీక్షలు నిర్వహించడం వల్ల అసలు వర్సిటీ విద్యార్థులే ఇబ్బందులు పడుతు న్నారని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ హిడ్మా మాట్లా డుతూ, తరగతి గదులు లేక సిలబస్ పూర్తికాక విద్యార్థులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధ్యాపకులు బోధన కంటే ఇన్విజిలేషన్, అడ్మినిస్ట్రేషన్ పనులకే పరిమిత మవడంతో విద్యా నాణ్యత క్షీ ణించిందని విమర్శించారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా జరగాల్సిన సెమినార్‌ను పరీక్షల కారణంగా కుదించాల్సి రావడం, విభాగాల కార్యక్రమాలకు హాల్స్ దొరకకపోవడం వర్సిటీ పరిస్థితికి నిదర్శనమని పేర్కొన్నారు. సోషియా లజీ తరగతి గదిని పరీక్ష పేపర్ల పంపిణీ కేంద్రంగా వినియోగించడం అత్యంత అవమానకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరీక్షల నిర్వహణలోనే ప్రిన్సిపాల్లు నిమగ్నమై బోధన, పరిశోధన పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, టీసీలు, థీసిస్‌లపై సంతకాల కోసం విద్యార్థులు రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు.కొద్దిమంది కోర్సుల విద్యార్థులకే అవసరమైన పరీక్షల కోసం వేలాది అనుబంధ కళాశాలల విద్యార్థులను వర్సిటీకి రప్పించడం వల్ల క్యాంపస్ ప్రశాంతత పూర్తిగా భంగమవుతోందని, యూనివర్సిటీ అధికారులు వెంటనే ఈ అన్యాయ విధానాన్ని నిలిపివేసి, కేవలం వర్సిటీ విద్యార్థులకే పరీక్షా కేంద్రాలు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.